క్లుప్తంగా

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

- ఎమ్మెల్యే పైడి రాకేశ్‌రెడ్డి



ఆర్మూర్: అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందేలా చూస్తానని ఎమ్మెల్యే పైడి రాకేశ్‌రెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో పలువురు లబ్ధిదారులకు మంజూరైన కల్యాణలక్ష్మి చెక్కులను శుక్రవారం పంపిణీ చేశారు. అనంతరం పట్టణానికి చెందిన బీజేపీ అభిమానులు ఎమ్మెల్యేను సన్మానించారు. కార్యక్రమంలో బీజేపీ కౌన్సిలర్ నరసింహారెడ్డి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కరపత్రాల ఆవిష్కరణ



బాల్కొండ: అనాథలను ఆదుకోవాలని కోరుతూ అమ్మానాన్న అనాథ ఆశ్రమ నిర్వాహకుడు సాయికుమార్ రూపొందించిన కరపత్రాలను ఎస్సై శ్రీనివాస్‌యాదవ్ శుక్రవారం ఆవిష్కరించారు. ఆర్మూర్‌కు చెందిన సాయికుమార్ మేడ్చల్‌లో స్థిరపడ్డారు. ఈ సందర్భంగా అక్కడే అనాథ ఆశ్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఎవరైనా అనాథ వృద్ధులు, చిన్నారులు ఉంటే తమ ఆశ్రమానికి సమాచారం అందించాలని సూచించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ రాజారెడ్డి, బ్రహ్మ తదితరులు పాల్గొన్నారు.

బుస్సాపూర్‌లో వికసిత్ భారత్

బాల్కొండ: మెండోరా మండలం బుస్సాపూర్‌లో వికసిత్ భారత్ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాలను నిర్వాహకులు ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం వికసిత్ భారత్ క్యాలెండర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఏపీఎం విక్రంరెడ్డి, సర్పంచ్ సుజాత, స్థానిక బ్యాంక్ మేనేజర్ రాజేశ్వర్ గౌడ్, మహిళ సమాఖ్య సభ్యులు, సీఏలు, సీసీలు పాల్గొన్నారు.

ఆలయాల్లో అన్నదానం



బాల్కొండ: మండల కేంద్రంలోని నిమిషాంబ దేవీ ఆలయంలో శుక్రవారం అన్నదానం నిర్వహించారు. ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేపట్టారు.

అయ్యప్ప ఆలయంలో..

మండల కేంద్రంలోని అయ్యప్ప ఆలయంలో అయ్యప్ప మాస పూజోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ప్రతి నెలా 5న మాస పూజోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. అనంతరం భక్తులకు అన్నదానం నిర్వహించారు.

వీడీసీ నూతన కార్యవర్గం ఎన్నిక



బాల్కొండ: ముప్కాల్ మండల వీడీసీ నూతన కమిటీ శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నికైంది. అధ్యక్షుడిగా కనుగుంట లింగం, కార్యదర్శిగా గడ్డం పెద్దగంగారెడ్డి, కోశాధికారిగా కొమ్ముల సాయిరెడ్డి, సంయుక్త కార్యదర్శిగా గడ్డం నరేశ్ యాదవ్, ఉపాధ్యక్షుడిగా కమ్మరి ఆనంద్ ఎన్నికయ్యారు. కార్యక్రమంలో మాజీ సభ్యులు విజయ్, అశోక్‌రెడ్డి, ఆయా కుల సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

నాణ్యమైన భోజనం అందించాలి

రుద్రూర్: ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని కోటగిరి ఎంపీటీసీ, డీసీసీ కార్యదర్శి కొట్టం మనోహర్ సిబ్బందికి సూచించారు. కోటగిరి మండలం కొత్తపల్లి ప్రభుత్వ పాఠశాలలను శుక్రవారం పరిశీలించారు. విద్యార్థులతో మధ్యాహ్న భోజనం అందుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట కోటగిరి కాంగ్రెస్ అధ్యక్షుడు షాహిద్, కొత్తపల్లి అధ్యక్షుడు దత్తు తదితరులు ఉన్నారు.

రెగ్యులర్ వీసీని నియమించాలి

భీమ్‌గల్: తెలంగాణ యూనివర్సిటీకి రెగ్యులర్ వీసీని నియమించాలని పీడీఎస్‌యూ మండల కన్వీనర్ నరసింహ ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు. తెయూ, యూనివర్సిటీ ఎయిడెడ్ కళాశాలల్లో సమస్యలు ఉన్నాయని వాటిని పరిష్కరించాలని పేర్కొన్నారు. రెగ్యులర్ వీసీని నియమించి విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని కోరారు.

నత్తనడకన ట్యాంక్‌బండ్ నిర్మాణం

- పట్టించుకోని అధికారులు
- పర్యవేక్షణ లోపంతో నాసిరకంగా పనులు



పెచ్చులు ఊడుతున్న మినీట్యాంక్‌బండ్ సైడ్ వాల్



మినీ ట్యాంక్ బండ్‌పై ఒకవైపు మొరం వేసి వదిలేసిన దృశ్యం

ఆర్మూర్‌టౌన్: పట్టణంలో ట్యాంక్‌బండ్ నిర్మాణ పనులు నత్తనడకన సాగుతున్నాయి. ప్రజలు ప్రశాంతంగా కాసేపు సేదతీరేందుకు అన్ని హంగులతో మాల్లారెడ్డి చెరువును గత ప్రభుత్వం మినీ ట్యాంక్ బండ్‌గా నిర్మించేందుకు మూడు నెలల క్రితం ప్రణాళికను రచించింది. దీంతో అభివృద్ధి పనులకు నాటి మాజీ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ పనులు ప్రారంభమై మూడు నెలలు కావస్తున్నా పనులు ఇంకా పూర్తి కాలేదు. టీయూఎఫ్ఐడీసీ రూ. 3కోట్ల అంచనాతో పనులు మొదలు పెట్టింది. అధికారులు పర్యవేక్షణ లోపంతో కాంట్రాక్టర్ ఇష్టానుసారంగా పనులు చేపడుతున్నట్లు పలువురు పేర్కొంటున్నారు. ఈ ప్రాంతంలో ఓపెన్ జిమ్‌ను ఏర్పాటు చేసినా రక్షణ చర్యలు చేపట్టకపోవడంతో ప్రజలు భయపడుతున్నారు. అలాగే మినీట్యాంక్‌పై చెత్తాచెదారం ఉండటంతో సానిటేషన్ అధికారులు దృష్టిసారించడం లేదని పలువురు పేర్కొంటున్నారు. అధికారులు స్పందించి మినీట్యాంక్‌బండ్ నిర్మాణ పనులు త్వరగా పూర్తయ్యేలా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

మరమ్మతులు చేయిస్తాం



మినీ ట్యాంక్‌బండ్ నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో ఉంచుతాం. ట్యాంక్‌బండ్ సైడ్‌కు పెచ్చులు ఊడుతున్న విషయం తెలిసింది. కాంట్రాక్టర్‌తో మాట్లాడి మరమ్మతులు చేయిస్తాం.

– ప్రసాద్‌చౌహాన్, మున్సిపల్ కమిషనర్, ఆర్మూర్

అర్హులు దరఖాస్తు చేసుకోవాలి





మాదాపూర్‌లో మాట్లాడుతున్న జెడ్పీ చైర్మన్ విఠల్‌రావు.. రెంజర్లలో దరఖాస్తులను స్వీకరిస్తున్న సిబ్బంది

మాక్లూర్/ బాల్కొండ/ డొంకేశ్వర్: అర్హులు ప్రభుత్వ పథకాల కోసం దరఖాస్తు చేసుకోవాలని జెడ్పీ చైర్మన్ దాదన్నగారి విఠల్‌రావు అన్నారు. మాక్లూర్ మండలంలోని మాదాపూర్‌లో శుక్రవారం నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. అధికారులు, సిబ్బంది ప్రజలతో మర్యాదగా మాట్లాడుతూ దరఖాస్తులను స్వీకరించాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో జె క్రాంతి, ప్రత్యేక అధికారి జె ముత్తెన్న, మండల వ్యవసాయ అధి కారి పద్మ, సర్పంచ్ లక్ష్మమ్మలింగారావు, ఉపసర్పంచ్ శశికుమార్ పాల్గొన్నారు. బాల్కొండ, ముప్కాల్, మెండోరా మండల పరిధిలోని గ్రామాల్లో ప్రజల నుంచి అధికారులు, సిబ్బంది దరఖాస్తులను స్వీకరించారు. కార్యక్రమాల్లో ప్రత్యేకాధికారులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా శుక్రవారం డొంకేశ్వర్ మండలంలోని నూత్‌పల్లిలో అధికారులు గ్రామసభలో ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. కార్యక్రమానికి ఐసీడీఎస్ పీడీ రసూల్‌బీ, తహసీల్దార్ రాములు, మండల వ్యవసాయాధికారి జోష్న భవానీ హాజరయ్యారు. సర్పంచ్ కూనింటి రవి, పంచాయతీ కార్యదర్శి రాజు, కాంగ్రెస్ నాయకులు గంగారెడ్డి, భోజారెడ్డి, చిన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



నూత్‌పల్లిలో దరఖాస్తులను స్వీకరిస్తున్న అధికారులు

అన్నదాతలకు సన్మానం



భక్తులను సన్మానిస్తున్న సేవా సమితి సభ్యులు

ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని జంబిహనుమాన్ ఆలయ ఆవరణలో ఆర్మూర్ అయ్యప్ప సేవా సమితి సభ్యులు నిర్వహించిన 41 రోజుల అన్నదాన కార్యక్రమం శుక్రవారం ముగిసింది. ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమానికి సహకరించిన భక్తులను సేవా సమితి సభ్యులు సన్మానించారు. కార్యక్రమంలో గురుస్వామి నగేశ్ శర్మ, జంబి హనుమాన్ ఆలయ కమిటీ మాజీ చైర్మన్ సత్యనారాయణ, మామిడిపల్లి మాజీ సర్పంచ్ రవి గౌడ్, రేణుక జ్యువెలర్స్ గణేశ్, థానాజీ, అయ్యప్ప సేవా సమితి అధ్యక్షుడు పెంట జలంధర్, జనార్దన్ గౌడ్, చేపూర్ ధనుంజయ్, గంట విప్లవ్ కిరణ్, రమణ, పుట్టి మురళి, మీసాల రాజేశ్వర్, గంగాధర్ గౌడ్, గోపీ, మీసాల మహేశ్, యోగేశ్, ధన్‌పాల్ శివచరణ్, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

పార్టీలకు అతీతంగా అభివృద్ధి చేసుకుందాం

పెర్కిట్: పార్టీలకు అతీతంగా నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకుందామని ఎమ్మెల్యే పైడి రాకేశ్‌రెడ్డి అన్నారు. ఆర్మూర్ మండలం సుర్బిర్యాల్‌లో శుక్రవారం నిర్వహించిన వికసిత్ భారత్ కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరై మాట్లాడారు. ప్రజలకు నాణ్యమైన విద్య, వైద్యం అందేలా కృషి చేస్తామన్నారు. నియోజకవర్గంలో అర్హులకు ఇళ్లు మంజూరు చేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీకాంత్, ఎంపీడీవో శ్రీనివాస్, మండల పశు సంవర్ధక శాఖ అధికారి లక్కం ప్రభాకర్, సర్పంచ్ సట్లపల్లి సవితా గణేశ్, ఫత్తేపూర్ సొసైటీ చైర్మన్ శ్రావణ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



సుర్బిర్యాల్‌లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాకేశ్‌రెడ్డి

గ్రామాల్లో అయోధ్య అక్షింతల పంపిణీ

పెర్కిట్/ ఆర్మూర్ టౌన్/ రెంజల్/ నందిపేట్/ మాక్లూర్: ఆర్మూర్ మండలం అంకాపూర్‌లో ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డికి అయోధ్య నుంచి వచ్చిన అక్షింతలను విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర సంఘటన మంత్రి ముడుపు యాదిరెడ్డి, శ్రీరామ జన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్ట్ కన్వీనర్ గణపురం రాజేశ్వర్‌రెడ్డి శుక్రవారం అందజేశారు. ఈ నెల 22న అయోధ్యలో నిర్వహించే శ్రీరామ విగ్రహ ప్రతిష్ఠాపనను పురస్కరించుకుని ప్రతి ఇంట్లో శ్రీరామ జ్యోతిని వెలిగించాలన్నారు. అలాగే సమీప దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో వీహెచ్‌పీ జిల్లా కార్యదర్శి గాజుల దయానంద, జిల్లా ప్రచార ప్రముఖ్ బొచ్చర్ నిఖిల్, ఆర్మూర్ కార్యదర్శి కొంగి రవి, కె ప్రవీణ్, శ్రీను, మణిదీప్, ప్రేమ్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్మూర్ పట్టణంలోని గోల్‌బంగ్లా వద్ద అయోధ్య నుంచి వచ్చిన అక్షింతలను జన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్ట్ సభ్యులు గ్రామస్తులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పుప్పాల రాజేందర్, కలిగోట గంగాధర్, నవీన్, పాల అవినాష్, లోలం భార్గవ్, అభిషేక్ పాల్గొన్నారు. రెంజల్ మండలంలోని కందకుర్తి, సాటాపూర్, పలు గ్రామాల్లో అయోధ్య నుంచి వచ్చిన అక్షింతలను గ్రామస్తులు శోభాయాత్ర నిర్వహించారు. అనంతరం రామాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. నందిపేట మండల కేంద్రంలోని పాతూర్‌లో అయోధ్య నుంచి వచ్చిన అక్షింతలను నిర్వాహకులు గ్రామస్తులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో గాండ్ల నర్సాగౌడ్, వాల్గొట్ రాజు, నాగసురేశ్, సామల ముత్యం పాల్గొన్నారు.

మాక్లూర్ మండలంలోని మాదాపూర్‌లో రామాలయ కమిటీ ఆధ్వర్యంలో యువకులు అయోధ్య నుంచి వచ్చిన అక్షింతలను గ్రామస్తులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ కొట్టాల లక్ష్మీ లింగారావు, జలపతిరావు, మదారి రాజేశ్వర్, మాధవ్, హరీశ్, రొడ్డ రాజు, నితీశ్, ప్రశాంత్, జంగం రాజు, విజయ్, ప్రసాద్, రాజు, ప్రణీత తదితరులు పాల్గొన్నారు.



అంకాపూర్‌లో ఎమ్మెల్యేకు అక్షింతలను అందజేస్తున్న వీహెచ్‌పీ ప్రతినిధి యాదిరెడ్డి



ఆర్మూర్‌లో పంపిణీ చేస్తున్న వీహెచ్‌పీ సభ్యులు



నందిపేటలో..



మాదాపూర్‌లో



కందకుర్తిలో శోభాయాత్ర నిర్వహిస్తున్న గ్రామస్తులు

క్యాలెండర్ల ఆవిష్కరణ



అంకాపూర్‌లో క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే



నాళేశ్వర్‌లో..



ఆర్మూర్‌లో క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న బ్రహ్మకుమారీస్



కమ్మర్‌పల్లిలో యశోబుద్ధ ఫౌండేషన్ సభ్యులు

పెర్కిట్/ నవీపేట/రుద్రూర్/ కమ్మర్‌పల్లి/ మాక్లూర్/ బాల్కొండ/ ఎడపల్లి/ ఆర్మూర్ టౌన్: ఆర్మూర్ మండలం అంకాపూర్‌లో మేరు సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన క్యాలెండర్‌ను ఎమ్మెల్యే పైడి రాకేశ్‌రెడ్డి శుక్రవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో పూసల సంఘం సభ్యులు కిషన్, చిన్నయ్య, సుంకరి గంగామోహన్, ఆర్మూర్ పట్టణ మేరు సంఘం అధ్యక్షుడు రవినాథ్, సభ్యులు పాల్గొన్నారు. నవీపేట మండలంలోని నాళేశ్వర్ పాఠశాల విద్యార్థుల కోసం రూపొందించిన క్యాలెండర్‌ను సర్పంచ్ సరీన్ ఆవిష్కరించారు. ఎంపీటీసీ శ్యామల, ఉపసర్పంచ్ లక్ష్మణ్, ఎస్ఎంసీ చైర్మన్ సునీత, సురేశ్, మోహన్, కమలాకర్‌రావు, స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం మోహన్‌రెడ్డి, హై స్కూల్ హెచ్ఎం శ్రీదీప్, ఉపాధ్యాయులు సాగర్, రత్నయ్య, గంగాధర్, సంజీవరావు, శ్రీనివాస్, లక్ష్మణ్, వైశాలి, విశ్వనాథ్, సంతోష్, శోభారాణి, సాగర్, సుకన్య పాల్గొన్నారు. పోతంగల్ మండల కేంద్రంలో పీఆర్‌టీయూ క్యాలెండర్‌ను తహసీల్దార్ రమేశ్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో మండల నోడల్ అధికారి శంకర్, కాంప్లెక్స్ హెచ్ఎం సాయిలు, పీఆర్‌టీయూ అధ్యక్ష, కార్యదర్శులు వెంకటేశ్, ప్రశాంత్, కిరణ్ బాబు, రాష్ట్ర బాధ్యుడు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. కమ్మర్‌పల్లి మండల కేంద్రంలో యశోబుద్ధ ఫౌండేషన్ బుద్దిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా క్యాలెండర్‌ను అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఏవైఎస్ మండల అధ్యక్షుడు సుంకరి విజయ్, గౌరవ అధ్యక్షుడు పాలెపు నర్సయ్య, కన్వీనర్ నిమ్మ ప్రసాద్, కార్యదర్శి నరేందర్, సన్నీ, దుబ్బాక శ్రీకాంత్, ఎంపీటీసీ మైలారం సుధాకర్, ఉప సర్పంచ్ గంగారాం తదితరులు పాల్గొన్నారు.

మాక్లూర్ మండలంలోని మెట్టు గ్రామంలో ఈడెన్ ఫౌండేషన్ సంస్థ రూపొందించిన క్యాలెండర్‌ను ఎంపీడీవో జె క్రాంతి శుక్రవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు కె ప్రసాద్, సునీల్, అగస్టీన్, శ్యామ్, ప్రదీప్, స్వామిదాస్ పాల్గొన్నారు. బాల్కొండ మండల కేంద్రంలో స్థానిక సహకార సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన క్యాలెండర్‌ను చైర్మన్ సురాజ్‌రెడ్డి ఆవిష్కరించారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ బాలరాజు, డైరెక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు. పీఆర్‌టీయూ ఎడపల్లి మండల శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన క్యాలెండర్‌ను మండల విద్యాధికారి రామారావు, మండల నోడల్ అధికారి సాయిలు ఆవిష్కరించారు. కార్యక్రమంలో పీఆర్‌టీయూ మండల అధ్యక్షుడు అభిమన్యు, రాష్ట్ర నాయకులు నరసింహారెడ్డి, తుఫ్రాన్



మెట్టులో క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎంపీడీవో



బాల్కొండలో క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న చైర్మన్



ఎడపల్లిలో పీఆర్‌టీయూ నాయకులు

రాయకూర్‌లో ఆరోగ్య శిబిరం



రుద్రూర్: రాయకూర్ క్యాంపులో ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించినట్లు వైద్య సిబ్బంది శుక్రవారం తెలిపారు. వికసిత్ భారత్ సంకల్ప యాత్రలో భాగంగా వైద్య శిబిరాన్ని నిర్వహించినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి గోవర్ధన్, హెల్త్ సూపర్‌వైజర్ జ్యోతి, ఎంఎల్‌హెచ్‌పీ ప్రేమ్ కుమార్, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

తహసీల్దార్‌కు వినతి



తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

రుద్రూర్: కోటగిరి మండల కేంద్రంలో శుద్ధి చేసిన నీటిని సరాఫరా చేయాలని కోరుతూ సీపీఐ నాయకులు తహసీల్దార్ ప్రభాకర్‌కు శుక్రవారం వినతి పత్రం అందజేశారు. మిషన్ భగీరథ నీళ్లలో జలగలు వస్తున్నాయని అధికారులు స్పందించి నీటిని శుద్ధిచేసి సరఫరా చేయాలని కోరారు. వర్ని ఏరియా కార్యదర్శి నన్నేసాబ్, గణపతి, సాయాగౌడ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

నందిగుడి ఆలయ కమిటీ ఎన్నిక



నందిపేట్: మండల కేంద్రంలోని నందిగుడి ఆలయ కమిటీ కార్యవర్గాన్ని సభ్యులు శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా మచ్చర్ల సాగర్, ఉపాధ్యక్షుడిగా చింతల కిషన్, కోశాధికారిగా ఎర్రం నడిపి ముత్యం, డైరెక్టర్లుగా ఎర్రం ప్రవీణ్, దుబాయి శ్రీను, తాటికాయల సుభాష్, ఆర్మూర్ గంగారాం, మూడేడ్ల లింగం, చెలిమెల విఠల్, గణేశ్, వాల్గొట్ రాజు, కుమ్మరి శ్రీకాంత్, సుంకరి సుమన్ ఎన్నికయ్యారు. అనంతరం నూతన కార్యవర్గ సభ్యులను వీడీసీ సభ్యులు సన్మానించారు.

సినిమాలు తెలుగు/హిందీ/ఇంగ్లీష్



పీవీఆర్ మల్టీప్లెక్స్(ఆర్మూర్)

- స్క్రీన్-1 – డెవిల్ (తెలుగు)-10.05, 7.00; రాఘవరెడ్డి (తెలుగు) - 4.15; సలార్ (హిందీ)- 10.10
- స్క్రీన్-2 – సలార్ (తెలుగు)- 11.00, 2.35, 6.10, 9.45
- స్క్రీన్-3 – హాయ్‌నాన్న- 12.20, 6.45, 10.00, డెవిల్ (తెలుగు) - 3.35

ఉపాధ్యాయులకు సన్మానం

కమ్మర్‌పల్లి: మండలంలోని చౌట్‌పల్లిలో రాష్ట్రస్థాయి గణిత సెమినార్‌కు ఎంపికైన కోనాపూర్ జెడ్పీహెచ్ఎస్ హెచ్ఎం రాంప్రసాద్, కోనసముందర్ జెడ్పీహెచ్ఎస్ మ్యాథ్స్ టీచర్ సతీశ్‌రెడ్డిని మండల విద్యాశాఖ అధికారులు శుక్రవారం సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా గణిత సమాఖ్య అధ్యక్షుడు కాంతారావు, ఎంఈఓ ఆంధ్రయ్య, తెలంగాణ రాష్ట్రోపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు ధర్మేందర్, ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్, మండల నోడల్ అధికారి గంగాధర్, గణిత ఫోరం ప్రతినిధులు కృష్ణకుమార్, దేవానంద్, డీఎల్ఎన్ చారి, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

క్రీడాకారులకు..



ఖలీల్‌వాడి: రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ క్రీడల్లో రాణించిన జిల్లా క్రీడాకారులను మాజీ మంత్రి షబ్బీర్‌అలీ సన్మానించారు. శుక్రవారం నగరంలోని కాంగ్రెస్ కార్యాలయంలో జాతీయ తైక్వాండో పోటీలకు ఎంపికైన వైశాక్షి అక్షరనిధిని సన్మానించి రూ.10 వేల ఆర్థిక సహాయం చేశారు. ఉషూలో అంతర్జాతీయ మెడల్ సాధించిన పరియాఖనాంను సన్మానించి రూ.10 వేలు అందించారు. కరాటే జాతీయ స్థాయిలో మెడల్ సాధించిన ఉప్పరి లాస్యప్రియను సన్మానించి, రూ.10 వేలు అందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నగర అధ్యక్షుడు కేశ వేణు ఉన్నారు.

అగ్నిమాపక సేవలపై సదస్సు



సదస్సులో పాల్గొన్న విద్యార్థులు

నందిపేట్: మండల కేంద్రంలోని నియో లిటిల్ ఫ్లవర్ పాఠశాలలో అగ్నిమాపక సేవల శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర విపత్తు స్పందన అనే అంశంపై శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ అరుణ్, ప్రిన్సిపాల్ రవికిరణ్, అగ్నిమాపక సిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.